# 2 సిగ్గు, బిడియం

**అల్ హయియ్యు:** ఇది అల్లాహ్‌కు చెందిన మహెూన్నతమైన పేర్లలో ఒక దివ్యమైన పేరు. దానికి: "వ్రీడ, సిగ్గు మరియు బిడవియం" అనే అర్థాలున్నాయి. అల్లాహ్ ఆ దివ్యగుణం గురించి ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా ప్రకటించాడు:

(إِنَّ اللَّهَ لَا يَسْتَحْيِي أَنْ يَضْرِبَ مَثَلًا مَا بَعُوضَةً فَمَا فَوْقَهَا)

**"దోమ లేక దానికంటే మరీ అల్పమైన వస్తువును దృష్టాంతంగా చెప్పటానికి నిశ్చయంగా అల్లాహ్ ఎంత మాత్రం సిగ్గుపడడు."[1]**

హజ్రత్ సల్మాన్ (రజియల్లాహు అన్హు) కథనం, ప్రకవ్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

(إِنَّ رَبَّكُمْ تَبَارَكَ وَتَعَالَى حَيِيٌّ كَرِيمٌ يَسْتَحْيِي مِنْ عَبْدِهِ إِذَا رَفَعَ يَدَيْهِ إِلَيْهِ أَنْ يَرُدَّهُمَا صِفْرًا)

**"నిశ్చయంగా మీ ప్రభువు సిగ్గుగలవాడు, మెతకవైఖరి కలవాడు, అల్లాహ్‌ను మొరపెట్టుకుంటూ రెండు చేతులు పైకెత్తిన దాసునికి ఏమియు ప్రసాదించకుండా (ఆ మొరను) రద్దు చేయటాన్ని అల్లాహ్ సిగ్గు పడతాడు."[2]**

**"అల్ హయియ్యు"** అనే దివ్యమైన గుణం అల్లాహ్ మహెూన్నతానికి తగట్టుగా ఉంటుందే తప్ప మనిషికి చెందిన సిగ్గు వంటి గుణం కాదు. ఎందుకంటే, అల్లాహ్ వ్యక్తిత్వం గురించి ఖుర్ఆన్ గ్రంథంలో ఏ మేరకు వివరించడం జరిగిందో ఆ మేరకే మనం అల్లాహ్ గురించి వివరించాలి. అల్లాహ్ దివ్య గుణగణాల పట్ల ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఎలాగైతే తెలియజేశారో, అలాగే మనం అల్లాహ్ గురించి తెలుసుకోవాలి. మనకు తోచిన విధంగా అల్లాహ్‌ను ఊహించి పోలికలు కల్పించకూడదు. ఇతరుల గుణగణాలతో సరి సమానంగా పోల్చకూడదు.

అల్లాహ్ మరయు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పలు విధాలుగా, అనేక చోట్ల, వివిధ రకాలలో అల్లాహ్ సిగ్గు పడతాడనే విషయాన్ని తెలియజేశారు. ఆ సిగ్గుపడే గుణం అల్లాహ్ స్థాయికి తగ్గట్టు ఉంటుంది. అందుకనే

*1. (2,సూరతుల్ బఖారా:26)*

*2. (సహీహ్ అబూదావూద్:1488)*

అల్లాహ్ సిగ్గుపడేవారిని ప్రేమిస్తాడు మరియు సిగ్గుపడనివారిని ప్రేమించడు.

ఎవరైతే తప్పు చేసిన తరువాత సిగ్గుపడుతూ తను చేసిన పాపాన్ని ఇతరులకు తెలియకుండా దాచుతాడో, అల్లాహ్ కూడా అతని పాపాలను ఎవరికీ తెలియకుండా దాచేస్తాడు. ఎవరైతే ఇతరుల తప్పులను కప్పిపుచ్చుతారో, వారి తప్పులను కూడా ఇహపర లోకాలలో ఎవరికీ తెలియ కుండా అల్లాహ్ కప్పిపుచ్చుతాడు. మరియు తప్పులను బహిర్గతం చేసేవాడిని లేక సిగ్గుమాలిన పనులు చేసి ఇతరులకు సిగ్గు వదలి చెప్పుకుంటూ ఉంటాడో ఆ వ్యక్తిని అల్లాహ్ ఇష్టపడడు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**(إِنَّ الَّذِينَ يُحِبُّونَ أَنْ تَشِيعَ الْفَاحِشَةُ فِي الَّذِينَ آمَنُوا لَهُمْ عَذَابٌ أَلِيمٌ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَاللَّهُ يَعْلَمُ وَأَنْتُمْ لَا تَعْلَمُونَ).**

**"విశ్వాసుల వర్గంలో అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యధాభరితమైన శిక్షకు అర్హులు. అల్లాహ్ ఎరుగును, మీరు ఎరుగరు."** ***(24 సూరతున్ నూర్ :19)***

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చెప్తుండగా నేను విన్నాను:

**(كُلُّ أُمَّتِي مُعَافًى إِلَّا الْمُجَاهِرِينَ وَإِنَّ مِنْ الْمُجَاهَرَةِ أَنْ يَعْمَلَ الرَّجُلُ بِاللَّيْلِ عَمَلًا ثُمَّ يُصْبِحَ وَقَدْ سَتَرَهُ اللَّهُ عَلَيْهِ فَيَقُولَ يَا فُلَانُ عَمِلْتُ الْبَارِحَةَ كَذَا وَكَذَا وَقَدْ بَاتَ يَسْتُرُهُ رَبُّهُ وَيُصْبِحُ يَكْشِفُ سِتْرَ اللَّهِ عَنْهُ)**

"నా సముదాయంలో ప్రతి వ్యక్తికి క్షమాపణ ఉంది. 'ముజాహిరీన్' కి తప్ప. 'ముజాహిరీన్' అంటే; ఒక వ్యక్తి రాత్రి వేళ (చేయకూడని తప్పుడు) పని చేశాడు. అల్లాహ్ దాన్ని (ఇతరులకు తెలియకుండా) కప్పి ఉంచాడు. కాని తప్పు చేసిన వాడు ఉదయాన్నే మేల్కొని ఓరేయ్ రాత్రి నేను (సిగ్గు వదలి) ఈ విధంగా, ఆ విధంగా చేశానని బహిర్గతం చేసుకుంటాడు. అతను నిద్ర పోతుండగా అల్లాహ్ అతని పాపాన్ని కప్పి ఉంచాడు. అయినా అతను ఉదయాన్నే మేల్కొని అల్లాహ్ దాచి పెట్టిన పాపాన్ని (ఇతరుల ముందు) బహిర్గతం చేసుకున్నాడు."[1]

ధర్మ పండితులు అల్లాహ్ కూడా సిగ్గు చెందుతాడు అనే విషయాన్ని పలు

1. *(సహీహ్ బుఖారీ:5608)*

విధాలుగా తెలియజేశారు: అల్లాహ్ ప్రజలను క్షమించి వదలివేయటం లేక కారుణ్యాన్ని చూపటం లేక అయిష్టతను తెలుపటం వంటి గుణాలు అల్లాహ్‌కు చెందినవి అన్నారు.

- కారుణ్య గుణం గురించి: హజ్రత్ సల్మాన్ (రజియల్లాహు అన్హు) కథనం, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: "నిశ్చయంగా మీ ప్రభువు సిగ్గు గలవాడు, మెతకవైఖరి కలవాడు, అల్లాహ్‌ను మొరపెట్టుకుంటూ రెండు చేతులు పైకెత్తిన దాసునికి ఏమియు ప్రసాదించకుండా (ఆ మొరను) రద్దు చేయటాన్ని అల్లాహ్ సిగ్గుపడతాడు."[1]
- ఒక వ్యక్తి సిగ్గుపడుతూ (పుణ్యాలు చేశాడు) అల్లాహ్ కూడా అతని పట్ల సిగ్గు పడుతూ కరుణించాడు.
- అలాగే అల్లాహ్ సత్యం తెలుపుటకు సిగ్గుపడడు.
- సిగ్గుపడటం విశ్వాసానికి చెందిన ఒక మహా భాగ్యం. ఎందుకంటే, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

**(الْإِيمَانُ بِضْعٌ وَسِتُّونَ شُعْبَةً وَالْحَيَاءُ شُعْبَةٌ مِنْ الْإِيمَانِ). "విశ్వాసానికి అరవై మూడు భాగాల కన్నా ఎక్కువ భాగాలు ఉన్నాయి. దాని లోని సిగ్గుపడటం అనేది ఒక భాగం."[2]**

**(مَرَّ عَلَى رَجُلٍ مِنْ الْأَنْصَارِ وَهُوَ يَعِظُ أَخَاهُ فِي الْحَيَاءِ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ دَعْهُ فَإِنَّ الْحَيَاءَ مِنْ الْإِيمَانِ).**

ఒక రోజున ఒక వ్యక్తి తన సోదరునికి 'సిగ్గు గురించి (సిగ్గుపడుతూ, పడుతూ చాలా నష్టానికి గురికాబడ్డావు అని) బోధిస్తున్నాడు.' దానికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం ) ఇలా అన్నారు: 'అతన్ని వదలేయి, సిగ్గు చెందడం విశ్వాసానికి చెందిన అంశం.'[3]

---

1. *(సహీహ్ అబూదావూద్:1488)*
2. *(సహీహ్ బుఖారీ:8)*
3. *(సహీహ్ బుఖారీ:23)*
4. *(సహీహ్ ముస్లి:51)*

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజియల్లాహు అన్హు) కథనం, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

(الْإِيمَانُ بِضْعٌ وَسَبْعُونَ أَوْ بِضْعٌ وَسِتُّونَ شُعْبَةً فَأَفْضَلُهَا قَوْلُ لَا إِلَهَ إِلَّا اللَّهُ وَأَدْنَاهَا إِمَاطَةُ الْأَذَى عَنْ الطَّرِيقِ وَالْحَيَاءُ شُعْبَةٌ مِنْ الْإِيمَانِ).

"విశ్వాసానికి డెబ్బై శాఖలకన్నా అధిక శాఖలు ఉన్నాయి. లేక అరవై శాఖల కన్నా అధికంగా ఉన్నాయి. వాటిలో అన్నిటికంటే ఉన్నతమూనది; **'లా ఇలాహ ఇల్లల్లాహ్'** పలకడం. వాటిలో అత్యల్పమైనది; 'బాధ కలిగించే వస్తువుల్ని దారిలో నుంచి ఏరి వేయడం' సిగ్గు; విశ్వాసంలో ఒక ముఖ్యమైన భాగం."[4]

**సిగ్గు అంటే?** సాధారణంగా మనస్సును చెడు చేష్టల నుండి అదుపులో ఉంచుకోవడం, ప్రతి చెడు కార్యానికి, సంభాషణకు దూరంగా ఉండటం. "సిగ్గు మనిషిని చెడు పనులు చెయ్యకుండా నిరోధిస్తుంది. హక్కుదారుల హక్కులు నిర్వర్తించకుండా ఉండరాదని వారిస్తుంది."

హజ్రత్ జునైద్ బగ్దాదీ (రహ్మ) తన అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు: "అల్లాహ్ తనకు ప్రసాదించిన అనుగ్రహాలను మనిషి గమనిస్తాడు. ఆయన కృతజ్ఞతలు తెలుపడంలో తాను చేసిన అశ్రద్ధ గుర్తుకు వస్తుంది. అప్పుడు ఆ రెండు తలంపుల మధ్య ఏర్పడే మనోస్థితినే 'సిగ్గు' అని అంటాము."

ఒకసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) "అల్లాహ్ ఎడల 'సిగ్గు'గా మెలగండి. సిగ్గు పడవలసిన రీతిలోనే ఆయన ఎదుట సిగ్గుపడండి" అని అన్నారు.

దానికి అక్కడున్నవారు: "దైవ ప్రవక్తా! అల్లాహ్ కృపవల్ల మేము అల్లాహ్ ఎడల 'సిగ్గు' పూరితంగానే మెలుగుతున్నాము." అని బదులు పలికారు.

అప్పుడు ఆయన(స) ఇలా బోధించారు: 'అది కాదు, అల్లాహ్ ఎడల సిగ్గుపడవలసిన రీతిలోనే సిగ్గుపడటమంటే, మీరు మీ మస్తిష్కాన్ని, అందులో ఉత్పన్నమయ్యే ఆలోచనలను అదుపులో పెట్టుకోవాలి. కడుపును, అందులో వేసుకునే భుక్తిని కనిపెట్టుకుంటూ ఉండాలి. మృత్యువును, దాని పర్యవసానం కుళ్ళి, కృషించి,

*1. (సహీహ్ తిర్మిజీ:2458)*

*2. (సహీహ్ బుఖారీ: 3224)*

అంతమైపోవడాన్నీ జ్ఞాపకం చేసుకుంటూ ఉండాలి. ఏ వ్యక్తి పరలోక సాఫల్యాన్ని కోరుకుంటాడో అతడు ప్రాపంచిక ఆడంబరాలను త్యజిస్తాడు. ప్రపంచానికి బదులుగా పరలోకానికి ప్రాముఖ్యతనిస్తాడు. ఇలా ఆచరించిన వ్యక్తే వాస్తవానికి అల్లాహ్ పట్ల సిగ్గుపడవలసిన రీతిలో సిగ్గుపడినవాడు."[1]

హజ్రత్ అబూ మస్ఊద్ (రజియల్లాహు అన్హు) కథనం, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

(إِنَّ مِمَّا أَدْرَكَ النَّاسُ مِنْ كَلَامِ النُّبُوَّةِ إِذَا لَمْ تَسْتَحْيِ فَافْعَلْ مَا شِئْتَ).

**"నిశ్చయంగా పూర్వపు ప్రవక్తల హితవుల నుండి జనం పొందిన ఉపదేశాలలో ఒకటి, నీలో నీకు సిగ్గు, బిడియాలు లేకపోతే తోచినదల్లా చెయ్యి."[2]**

## సిగ్గు,బియాల ఔన్నత్యం

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: "ప్రతి ధర్మానికి (మంచి) గుణాలున్నాయి మరియు ఇస్లాం ధర్మ గుణం సిగ్గుపడటం" అని అన్నారు.[1]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: (الْحَيَاءُ كُلُّهُ خَيْرٌ) "సిగ్గుపడడం అంతయూ మంచిదే."[2]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

(الْحَيَاءُ لَا يَأْتِي إِلَّا بِخَيْرٍ) "సిగ్గుపడడం వలన వారికి మంచే జరుగుతుంది."[3]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

---

1. *(సహీహ్ ఇబ్ను మాజా: 4182, సహీహ్ అల్‌జామే:3912)*
2. *(సహీహ్ ముస్లిం:54)*
3. *(సహీహ్ బుఖారీ: 5652, సహీహ్ ముస్లిం:53)*
4. *(అల్ ముస్తదరక్ లిక్ హాకిమ్: 57, సహీహుల్ జామే:2483)*
5. *(సహీహ్ ఇబ్ను మాజా 4184, సహీహ్ తిర్మిజీ:1932)*
6. *(సహీహ్ తిర్మిజీ:2027, సహీహుల్ జామే:5512)*

https://teluguislam.net



(اَلْحَيَاءُ وَ الإِيْمَانُ قَرْنًا جَمِيْعًا فَإِذَا رُفِعَ أَحَدُهُمَا رَفَعَ الآخَر) "నిశ్చయంగా లజ్జ మరియు విశ్వాసం ఒకదానిలో ఒకటి కలిపివేయటం జరిగింది. వాటిలో ఏదైనా ఒకటి వేరుచేయబడిందంటే మరొకటి కూడా వేరైపోతుంది."[4]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

(الْحَيَاءُ مِنْ الْإِيمَانِ وَالْإِيمَانُ فِي الْجَنَّةِ وَالْبَذَاءُ مِنْ الْجَفَاءِ وَالْجَفَاءُ فِي النَّارِ)

"లజ్జ విశ్వాసానికి చెందిన అంశం మరియు విశ్వాసం వలన స్వర్గం లభ్యమవుతుంది, అశ్లీలమైన (సిగ్గుమాలిన) సంభాషణ దుష్ట వ్యవహారమవు తుంది. దుష్ట వ్యవహారం వలన నరకం లభ్యమవుతుంది."[5]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: "సిగ్గు మరియు నోటిని అదుపు చేయడం విశ్వాసానికి చెందిన రెండు భాగాలు, సిగ్గు మాలిన సంభాషణ మరియు అతిగా మాట్లాడటం వంచనకు చెందిన భాగాలు."[6]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

"ఎవరైతే అశ్లీలమైన చేష్టలకు పాల్పడతారో, వారి గౌరవ స్థితి దిగజారి పోతుంది మరియు ఎవరికైతే లజ్జ, సిగ్గు అనే భావాలుంటాయో, వారి గౌరవస్థితి పెరుగుతుంది.[1]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

(مَا كَانَ الْفُحْشُ فِي شَيْءٍ إِلَّا شَانَهُ وَمَا كَانَ الْحَيَاءُ فِي شَيْءٍ إِلَّا زَانَهُ)

'నిశ్చయంగా అల్లాహ్ లజ్జ గలవాడు, దాచిపెట్టేవాడు. అతను లజ్జను మరియు దాచి ఉంచటాన్ని ఇష్టపడతాడు, మీలో ఎవరైతే స్నానం చేస్తారో, వారు (ఏదైనా) అడ్డు ఉంచుకుని స్నానం చేయండి."[2]

ఇమామ్ ఇబ్ను ఖయ్యిమ్ (రహ్మ) లజ్జ అనే గుణం పది విధాలుగా ఉంటుం దని తెలియజేశారు:

1. హయావు జినాయతిన్ 2. హయావు తఖ్సీరిన్ 3. హయావు ఇజ్లాలిన్

---

*1. (సహీహ్ తిర్మిజీ: 1974, సహీహ్ ఇబ్ను మాజా: 4185, సహీహుల్ జామే: 5531)*

*2. (సహీహ్ అబూదావూద్:4012, సహీహ్ నసాయీ:406)*

*3. (సలాహుల్ ఉమ్మా, ఫీ ఉలువ్విల్ హిమ్మా:5/533 – మదారిజున్ సాలికీన్:2/261)*

4. హయావు కరమిన్ 5. హయావు హష్మతిన్. 6. హయావు ఇస్తిస్గారిన్ లిన్నఫ్సి వ ఇహ్తిఖారిన్ లహో. 7. హయావు ముహబ్బతిన్ 8. హయావు ఉబూది య్యతిన్. 9. హయావు షర్ఫిన్ వ ఇజ్జతిన్ 10. హయావుల్ ముస్తహీ్యా మిన్ నఫ్సిహి.[3]

1. **హయావుల్ జినాయతి:** అపరాధం చేసిన తరువాత పడే సిగ్గు. ఆదం (అలై) స్వర్గంలో సిగ్గుతో పరుగెత్తారు, అప్పుడు అల్లాహ్ ప్రశ్నించాడు: ఆదం నీవు నా (ముందర) నుండి పారిపోతావా? దానికి ఆదం (అలై) : "లేదు, నా ప్రభూ, కాని నీ ముందుకు రావటానికి సిగ్గుపడుతున్నాను" అని అన్నారు. *(అల్ హదీస్)*
2. **హయావుత్ తఖ్సీరి:** పూర్తి హక్కు చెల్లించని స్థితిలో పడే సిగ్గు. ఎలాగైతే దైవ దూతలు అల్లాహ్ వద్ద సిగ్గుపడతారో, వారు ఒక్క క్షణం వదలకుండా రేయిం బవళ్ళు అల్లాహ్ ఘనతను కొనియాడుతూ ఉంటారు. ప్రళయం రోజున వారు అల్లాహ్ ముందర హాజరైన తరువాత ఇలా అంటారు: 'నీవు మహోన్నతుడివి, నిన్ను ఆరాధించవలసిన రీతిలో ఆరాధించలేదే' అని అంటారు.
3. **హయావుల్ ఇజ్లాలి:** గౌరవపూరితమైన సిగ్గు. మనిషి అల్లాహ్ పట్ల జ్ఞానం ఎంత అధికంగా కలిగి ఉంటాడో అంతే ఎక్కువగా అల్లాహ్ పట్ల సిగ్గు పడతాడు.
4. **హయావుల్ కరమి:** మెతక వైఖరి గల సిగ్గు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) హజ్రత్ జైనబ్ (రజియల్లాహు అన్హ) గారిని వివాహం చేసుకున్న తరువాత ముహమ్మద్ (స) గారి ఇంట్లో విందు స్వీకరించిన అనుచరులు అక్కడే సంభాషణ చేసుకుంటూ చాలాసేపు వరకు కూర్చున్నారు. ఇక మీరు దయచేసి వెళ్ళమని చెప్పడానికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సిగ్గుపడి చెప్పలేకపోయారు. తరువాత అల్లాహ్ ఆ విషయాన్ని ఖుర్ఆన్‌లో ఇలా తెలియజేశాడు: "విశ్వాసులైన ప్రజలారా! దైవ ప్రవక్త ఇళ్ళల్లోకి అనుమతి లేకుండా ప్రవేశించకుండి. భోజన సమయానికై కాచుకొని కూర్చోకండి. కాని మిమ్మల్ని భోజనానికి పిలిస్తే, తప్పకుండా వెళ్ళండి, అయితే

---

*1. (33 సూరతుల్ అహ్‌జాబ్:53)*

భోజనం చేసిన వెంటనే బయటకి వెళ్ళిపోండి. పిచ్చాపాటి మాట్లాడుకుంటూ ఉండిపోకండి. మీ ఈ చేష్టలు ప్రవక్తకు కష్టం కలిగిస్తాయి. అయినా ఆయన మొహమాటం వల్ల ఏమీ అనరు. అల్లాహ్ సత్య విషయం చెప్పటానికి మొహమాటపడడు.[1]

5. **హయావుల్ హష్మతి:** కొంత మంది సిగ్గుతో తమ విషయాలు ఇతరుల వద్ద చెప్పలేరు. హ్జ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజియల్లాహు అన్హు) 'మజీ) వ్యాధిలో ఉండగా వుజూ చేయాలా వద్దా? అనే విషయం ప్రవక్త (స)గారితో నేరుగా అడుగుటకై సిగ్గుపడి హ్జ్రత్ మిగ్దాద్ బిన్ అస్వద్ (రజియల్లాహు అన్హు) గారిని ప్రవక్త (స) వద్దకు పంపారు.

6. **హయావు ఇస్తిస్గారిన్ లిన్నఫ్సి వ ఇహ్తిఖారిన్ లహా:** 'దాసుడు అల్లాహ్‌ను వేడుకునేటప్పుడు తన అవసరాలను సిగ్గుపడుతూ మరియు అల్లాహ్ దాసునిగా భావించి దీనంగా ఆరాధిస్తూ మొరపెట్టుకుంటాడు.'

7. **హయావుల్ ముహబ్బతి:** ప్రేమతో సిగ్గుపడడం. భార్య, భర్త ప్రేమ కారణంగా సిగ్గు పడే విధానం. లేక తల్లిదండ్రులపై ప్రేమ చూపుతూ సిగ్గుపడతారు. అనేక విధాలుగా ప్రేమతో పడే సిగ్గు.

8. **హయావుల్ ఉబూదియ్యతి:** ఆరాధన పరంగా ఉండవలసిన సిగ్గు, అంటే తన ఆరాధ్యుని వద్ద భయం, భక్తితో ఉండాలనీ, తప్పుడు దారిలో పోకూడదనీ తన మనస్సును నిమగ్నం చేయుట.

9. **హయావుష్ షర్ఫి వల్ ఇజ్జతి:** గౌరవం వలన పడే సిగ్గు. కొందరు తమ వద్దనున్న ధనాన్ని ఇతరులకు ప్రసాదించిన తరువాత ఇతరులతో చెప్పుకోవటాన్ని లేక వారు ఇతరుల వద్ద దాని గురించి చర్చించటాన్ని సిగ్గుగా భావిస్తారు. మరి కొందరు ఇతరులకు సహాయం చేసిన తరువాత సహాయం అందుకున్నవాడికి సయతం తన పేరు తెలియకూడదనీ భావించే వ్యక్తి పడే సిగ్గు.

10. **హయావుల్ మర్యి మిన్ నఫ్సిహి:** కొందరు తమ మనసుతో కూడా సిగ్గుపడతారు. కొన్ని సమయాల్లో సిగ్గుగా అనిపించే విషయాల జోలికి పోకుండా

---

*1. (సహీహ్ బుఖారీ:3298, సహీహ్ ముస్లిం:4284)*

*2. (సహీహ్ బుఖారీ షర్‌హున్ నవ్వీ:2/209-215)*

ఉండే వ్యక్తి. అలాంటివాడు ఇతరుల ముందు ఇంకా సిగ్గుపడతాడు. అలా సిగ్గు పడడం చాలా గొప్ప గుణం.

**ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పాటించిన సిగ్గు:** హజ్రత్ అబూ సయిద్ అల్ ఖుద్రీ (రజియల్లాహు అన్హు) కథనం, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పరదా ధరించే కన్య కన్నా ఎక్కువగా సిగ్గుపడేవారు. ఒకవేళ ఆయన చిరాకు కలిగే విషయాన్ని చూశారంటే, అది ఆయన ముఖంలో వెంటనే కనపడుతుంది.[1]

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) యొక్క సిగ్గుపడే గుణం ఎంతో గొప్పది. దేన్నయితే ఆయన ఇష్టపడరో, సిగ్గు కారణంగా దాని గురించి చర్చించరు. కాని అంతలోనే ఆయన ముఖం మారిపోతుంది. తరువాత ప్రవక్త అనుచరులు దానిని గమనించి అర్థం చేసుకుంటారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మహోన్నతమైన గుణాలు కలవారు.[2]

## హజ్రత్ ఫాతిమా (రజి) గారి బిడియం

హజ్రత్ ఫాతిమా (రజియల్లాహు అన్హా) కథనం: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మరియు దాసి, నా ఇంటికి వచ్చారు. ఆ దాసిని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఫాతిమా గారికి బహుమానంగా ఇచ్చారు. అప్పుడు ఫాతిమా (రజియల్లాహు అన్హా) ఒక చాదరు కప్పుకొని ఉన్నారు. ఆ చాదరు తలపై కప్పుకుంటే కాళ్ళు కనిపించేవి, కాళ్ళపై కప్పుకుంటే తల కనిపించేది. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆ స్థితిని గమనించి, ఇలా సెలవిచ్చారు: 'నీవు అంతగా కప్పుకోనక్కరలేదు, ఎందుకంటే, 'నీ వద్ద ఉన్న వారు నీ తండ్రి మరియు నీ దాసి' అని అన్నారు.[1]

## ప్రవక్త (స) గారి భార్యలు పాటించిన బిడియం

హజ్రత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) కథనం, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మరియు నా తండ్రి అబూ బకర్ (రజియల్లాహు

*1. (సహీహ్ అబూదావూద్: )*

*2. (రవాహుహాకిమ్ పిల్ ముస్తదర్రక్: 4/7)*

*3. (సిల్సిలతుస్ సహీహా:1828)*

అన్హు) ఖననం చేయబడిన ఇంట్లోకి నేను ఓణి లేకుండా పోయేదాన్ని ఇంకా నేను ఇలా అనే దాన్ని: "వారు నా భర్త మరియు నా తండ్రి అబూ బకర్ (రజియల్లాహు అన్హు)." కాని హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) ఖననం చేయబడిన తరువాత సిగ్గు పడుతూ ఓణిని చక్కగా కప్పుకునే (సమాధి వద్దకు) పోయేదాన్ని.[2]

## ప్రవక్త (స) అనుచరులు పాటించే సిగ్గు

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

(اَلْحَيَاءُ مِنَ الإِيْمَانِ،وَ أَحْيَا أُمَّتِيْ عُثْمَانُ) "సిగ్గు విశ్వాసానికి చెందిన ఒక భాగం. నా జాతిలో అతి ఎక్కువ సిగ్గు గల వ్యక్తి, హజ్రత్ ఉస్మాన్ (రజి)."[3]

హజ్రత్ ఆయిషా (రజియల్లాహు అన్హ) కథనం: ఒకసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) నా ఇంట్లో విశ్రాంతి కొరకు పరురుండి ఉండిరి. ఆ సమయంలో ఆయన తొడలు లేక ఆయన పిక్కలు (దుస్తులు జారి) కనపడేటట్టు ఉన్నాయి.

అంతలో హజ్రత్ అబూబకర్ (రజియల్లాహు అన్హు) గారు అనుమతి తీసుకొని లోపలికి వచ్చి కూర్చున్నారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు అదే స్థితిలో కూర్చొని ఆయనతో సంభాషించారు.

తరువాత హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) గారు అనుమతి తీసుకుని లోపలికి వచ్చి కూర్చున్నారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు అదే స్థితిలో కూర్చొని ఆయనతో కూడా సంభాషించారు.

తరువాత హజ్రత్ ఉస్మాన్ (రజియల్లాహు అన్హు) గారు కూడా అనుమతి కోరగా, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) లేచి, తమ దుస్తులను సర్దుకొని కూర్చున్నారు. ఆయనతో సంభాషించారు. ఆ తరువాత వారంతా తిరిగి వెళ్ళి పోయారు.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారితో, నేను (ఆయిషా): "మీ వద్దకు హజ్రత్ అబూబకర్ (రజి) గారు వచ్చారు, అయినా మీరు యధాస్థితిలో కూర్చుని సంభాషించారు. ఆ తరువాత ఉమర్ (రజి) గారు వచ్చారు. అప్పుడు

కూడా మీరు యదాస్థితిలోనే కూర్చుని ఆయనతో మాట్లాడారు. కాని హ్రజత్ ఉస్మాన్ (రజి) గారు వస్తే మీరు లేచి, దుస్తులు సర్దుకొని కూర్చొని సంభాషించారు, అలా ఎందుకని?" ప్రశ్నించాను.

దానికి జవాబుగా ప్రవక్త ముహమ్మద్ (స) : ఓ ఆయిషా! " ఏ వ్యక్తితోనైతే అల్లాహ్ దూతలు సిగ్గు చెందుతారో, ఆ వ్యక్తితో నేను సిగ్గు చెందకూడదా!" అని అన్నారు.[1]